https://epaper.sakshi.com

క్లుప్తంగా

వాటర్ ప్లాంట్‌ను త్వరలోనే ప్రారంభిస్తాం

కమిషనర్ అలీమ్ బాషా

సాక్షి ఎఫెక్ట్

తాడేపల్లి రూరల్: వేసవి వచ్చినా ప్రారంభోత్సవానికి నోచుకోని వాటర్ ప్లాంట్లపై సాక్షి దినపత్రికలో సోమవారం 'దాహం తీర్చేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటు!' కథనం ప్రచురితమైంది. దీనిపై మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ అధికారులు స్పందించారు. తాడేపల్లి మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో దివీస్ లాబరేటరీ లిమిటెడ్ వారి సుజల సురక్షిత తాగునీటి పేరుతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్లు 6 నెలలు కావస్తున్నా నేటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. సాక్షిలో ప్రచురించిన కథనంపై వాటర్ ప్లాంట్‌లను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంగళగిరిలో 4, తాడేపల్లిలో 9 మినరల్ వాటర్ ప్లాంట్లు ప్రారంభించాల్సి ఉందని.. ఆ ప్లాంట్లను త్వరితగతిన సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ (ఎస్‌హెచ్‌జీ) వారికి కేటాయించి ప్రారంభిస్తామని కమిషనర్ అలీమ్ బాషా సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు.

ఎస్ఐ కొట్టారని మనస్తాపం చెంది!

పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

మంగళగిరి టౌన్: ఎస్ఐ కొట్టారని ఓ వ్యక్తి పురుగుమందు తాగి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ ఘటన సోమవారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా నిడమర్రు గ్రామానికి చెందిన నండూరి శివకార్తికేయ(38) తన మేనకోడలు బంగారు గొలుసు పోవడానికి అదే గ్రామానికి చెందిన వేణుగోపాల్ కారణమని ఆరోపించడంతో ఇరు వర్గాలు గతనెల 29న ఘర్షణ పడ్డారు. ఇరువర్గాలు 30న నిడమర్రు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 31న నిడమర్రు బాల వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల్లో బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బందితో శివకార్తికేయ కేసు విషయమై వాగ్వివాదానికి దిగాడు. తనపై కేసు నమోదు చేసి వేణుగోపాల్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఎస్ఐను ప్రశ్నించాడు. దీంతో శివకార్తికేయను జీపులో స్టేషన్‌కు తీసుకువెళ్లి ఎస్ఐ రమేష్ కొట్టినట్లు శివకార్తికేయ కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఉత్సవాల్లో అందరూ చూస్తుండగా ఎస్ఐ రమేష్ కొట్టారని.. విచారణ పేరుతో స్టేషన్‌కు తీసుకువెళ్లారని బాధితుడు శివకార్తికేయ ఈనెల 1న మనస్తాపం చెంది పురుగుమందు తాగాడు. చికిత్స నిమిత్తం మంగళగిరిలోని ఎయిమ్స్‌కు కుటుంబ సభ్యులు తీసుకు రాగా ఆయన చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందాడు. పోలీసుల వేధింపులే మృతికి ప్రధాన కారణమని శివకార్తికేయ బంధువులు ఆరోపిస్తున్నారు.

హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేగవంతం చేయాలి

ఫిరంగిపురం: జిల్లాలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేగవంతం చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని ఫిరంగిపురం వైద్యశాలలో సోమవారం వ్యాక్సిన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. వైద్యులు, సిబ్బందికి తగిన సూచనలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. 14 ఏళ్ల బాలికలకు తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. దీని ద్వారా గర్భాశయ క్యాన్సర్ రాకుండా ఉంటుందని చెప్పారు. వ్యాక్సిన్‌పై ప్రజల్లో ఉన్న అపోహలను వైద్య సిబ్బంది తొలగించి వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితం అని భావితరాల ఆరోగ్య పరిరక్షణకు వ్యాక్సిన్ ఒక కవచంలా పనిచేస్తుందని చెప్పారు. జిల్లాలో ఇప్పటికే 2,927 మంది బాలికలకు వ్యాక్సిన్ వేశారని.. ఫిరంగిపురం పీహెచ్‌పీ పరిధిలోని గ్రామాల బాలికలు 197 మందికి వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. అనంతరం వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వ్యాక్సినేషన్ వేయించుకున్న బాలికలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆయన వెంట వైద్యురాలు శ్వేత, సిబ్బంది ఉన్నారు.

రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌ను తొలగించాలి

- వర్సిటీలో జరిగిన అక్రమాలపై విచారణ జరపాలి
- లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం
- ఏఐఎస్ఎఫ్ నాయకులు

కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

మంగళగిరి టౌన్: రాయలసీమ యూనివర్సిటీని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చిన రిజిస్ట్రార్‌ను తక్షణమే తొలగించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండెల నాసర్ జీ, రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజేష్‌లు హెచ్చరించారు. మంగళగిరిలోని ఉన్నత విద్యామండలి కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాయలసీమ యూనివర్సిటీ అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత రిజిస్ట్రార్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాయలసీమ ఖజానాకు కన్నం వేసి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. వర్సిటీ అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చే నిధులను దుర్వినియోగాలకు పాల్పడుతూ వర్సిటీకి సంబంధించిన ప్రధాన ఖాతాల్లో ఉన్న డబ్బులను ఖాళీ చేసి, అకౌంట్లు ఖాళీగా ఉన్నాయని చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

విద్యార్థులపై ఫీజుల భారం..

విద్యార్థులపై అదనపు భారం వేసేందుకు ఫీజులు పెంచి దోపిడీకి తెరలేపుతున్నారని విమర్శించారు. వర్సిటీ టెండర్ల ప్రక్రియలో ఏకచక్రాధిపత్యం చలాయిస్తూ అనుకూలంగా ఉన్నవారికి కమిటీల్లో నియమించి ముడుపులు చెల్లించిన వారికే కాంట్రాక్టర్లు అప్పజెబుతున్నారని దుయ్యబట్టారు. వర్సిటీకి సంబంధించిన భూములు అన్యాక్రాంతం అయ్యాయని.. వాటి పరిరక్షణకు వర్సిటీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి వర్సిటీలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, తక్షణమే రిజిస్ట్రార్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. అనంతరం ఉన్నత విద్యామండలి కార్యదర్శి తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాయలసీమ యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ నాయకులు శరత్ కుమార్, హరీష్, శ్యామ్, పీడీఎస్‌యూ నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యామండలి కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఐడీ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

మంగళగిరి టౌన్: వైఎస్సార్ సీపీ ఐడీ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి సూచించారు. మంగళగిరి ఆత్మకూరులోని నియోజకవర్గ కార్యాలయంలో ఐడీ కార్డుల వెరిఫికేషన్ ప్రక్రియపై సోషల్ మీడియా, యూత్ విభాగం మండల అధ్యక్షులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ.. మంగళగిరి నియోజకవర్గంలో జరుగుతున్న ఐడీ కార్డు వెరిఫికేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి జాప్యం లేకుండా పూర్తిచేయాలన్నారు. ప్రతి వార్డు, గ్రామానికి వెళ్లి ఆయా ప్రాంతాల సభ్యులను సంప్రదించి పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించాలంటే వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తిచేయడం కీలకమని పేర్కొన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా, యూత్ విభాగం మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దొంతిరెడ్డి వేమారెడ్డి

డిజిటలైజేషన్ వెరిఫికేషన్ త్వరగా పూర్తిచేయాలి

తాడికొండ: గ్రామ, వార్డు స్థాయిలో జరిగే డిజిటలైజేషన్ వెరిఫికేషన్ ప్రక్రియ ఖచ్చితంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు సూచించారు. సోమవారం గుంటూరు మల్లిఖార్జునపేట 5వ లైన్‌లోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో డిజిటలైజేషన్ టీమ్‌లతో నిర్వహించిన కోర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీకి ప్రతి నాయకుడు, కార్యకర్త సేవలు ముఖ్యమేనని.. వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో కొనసాగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియలో తదుపరి నిర్వహించే వెరిఫికేషన్ ప్రక్రియలో తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. గ్రామ, వార్డు స్థాయిలో ఎంపిక చేసిన పార్టీ పలు విభాగాలు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తల ఫొటోలు, ఇతర వివరాలు సక్రమంగా పొందుపరిచారా లేదా అనే విషయం క్షుణ్ణంగా అధ్యయనం చేసి మార్పులు, చేర్పులు ఉంటే సవరణలు చేయాలన్నారు. ఐడీ కార్డు అప్‌లోడ్ ప్రక్రియలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో 4 మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, డిజిటలైజేషన్ కోర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోర్ కమిటీ సభ్యులు, నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్న వజ్రబాబు

మొక్కజొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణయ్య

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయ్య

తాడేపల్లి రూరల్: మొక్కజొన్నను క్వింటా రూ.2,400లకు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరం కేబీ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా ముఖ్యనాయకుల విస్తృత సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. సమావేశానికి సంఘం జిల్లా నాయకులు శివసాంబిరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కృష్ణయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన విధంగా మొక్కజొన్నను క్వింటాను రూ.2,400లకు కొనుగోలు చేయాలని కోరుతున్నామన్నారు. పలు ప్రాంతాల్లో రైతులు క్వింటా రూ.1,600లకు అమ్ముకుని నష్టపోతున్నారని వివరించారు. సుమారు 10 లక్షల మంది మొక్కజొన్న రైతులు పంటను అమ్ముకునేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతుల వద్ద నుంచి మొక్కజొన్నను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతున్నామన్నారు. అనంతరం జూన్ 3, 4, 5 తేదీల్లో ఏలూరులో జరిగే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 23వ రాష్ట్ర మహాసభల కరపత్రాలను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జొన్న శివశంకర్, వల్లూరు భారతి, కాజా వెంకటేశ్వరరావు, ఈశ్వర రెడ్డి, రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మేశ్వరరావు, బక్కిరెడ్డి, పల్లెకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాలువ పూడికతీత పనులు ప్రారంభం

పనులు ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

దుగ్గిరాల: సమీకృత నీటి నిర్వహణలో భాగంగా ఏపీ జల వరుల శాఖ ఆధ్వర్యంలో కాలువల పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలోని హైలెవల్ చానల్ దగ్గర పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డీఈఈ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భూగర్భ జల పునరుద్ధరణలో భాగంగా 100 రోజుల కార్యక్రమం పనులను పూజ చేసి మొదలు పెట్టామన్నారు. జులై 14వ తేదీ వరకు పనులు నిర్విరామంగా జరుగుతాయని ఆయన వివరించారు. నీటి భద్రత ప్రజలందరిపై ఉందని తెలియజేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో కార్మికులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన సువర్ణకుమారి, నాగేశ్వరరావులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కార్మికులు తమకు రావాల్సిన బకాయిల కోసం 489 రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యను పరిష్కరించడానికి ముందుకు రావాలని కోరుతున్నామన్నారు. కార్మికుల పరిహారాన్ని న్యాయంగా చెల్లించి, ఫ్యాక్టరీ భూముల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని యాజమాన్యాన్ని కోరుతున్నామన్నారు. దీక్షల్లో శారమ్మ, ఇమాంబి, నవనీతమ్మ, రిబ్కా, శారద కూర్చొన్నారు. కార్యక్రమంలో సాంబశివరావు, సుభాని, సుబ్బారావు, పిచ్చయ్య, మాణిక్యరావు, ఆశీర్వాదం, ఇస్మాయిల్, సూర్యప్రకాష్, హగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న నాయకులు

రాధాకృష్ణ వెంటనే క్షమాపణ చెప్పాలి

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ వలీ

సాక్షి, అమరావతి: ఏబీఎన్ రాధాకృష్ణ వీకెంట్ కామెంట్స్‌లో మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఏ మాత్రం క్షమించరానివని.. రాధాకృష్ణ వెంటనే క్షమాపణ చెప్పాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ వలీ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన తాడేపల్లిలో మాట్లాడుతూ.. మావిగన్ ప్రతిపాదనపై జరుగుతున్న చర్చను దారి మళ్లించేందుకు ఉద్దేశపూర్వకంగా ఎల్లోమీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఏబీఎన్ రాధాకృష్ణ నడుపుతున్నది మీడియా హౌజ్ కాదని.. అది ఒక డ్యాష్ డ్యాష్ డ్యాష్ హౌజ్ అని ఆయన ఫైర్ అయ్యారు. మీడియా పేరుతో చంద్రబాబుకు బ్రోకరిజమ్ చేస్తున్న ఏబీఎన్ రాధాకృష్ణ మహిళలను కించపరిచేలా వ్యక్తిగత దూషణలకు దిగారని ఆక్షేపించారు. ఇకనైనా రాధాకృష్ణ వైఖరి మార్చుకోకపోతే రాధాకృష్ణ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

తెనాలిరూరల్: తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. సేకరించిన వివరాలిలా ఉన్నాయి. పట్టణ మారిస్‌పేటకు చెందిన కొణిజేటి రాము తన కుటుంబంతో కలసి ఈ నెల 2వ తేదీన గోవా వెళ్లాడు. తిరిగి సోమవారం ఇంటికి రాగా చోరీ జరిగినట్టు గుర్తించాడు. పోలీసులకు సమాచారమివ్వడంతో త్రీ టౌన్ పోలీసులు ఇంటిని పరిశీలించారు. 20 గ్రాముల బంగారు ఆభరణాలు, సుమారు అర కేజీ వెండి వస్తువులు అపహరణకు గురైనట్టు బాధితుడు పోలీసులకు తెలిపాడు. త్రీ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాభివృద్ధికి సర్పంచ్‌ల కృషి ఎనలేనిది

కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌లు, ప్రత్యేకాధికారి విష్ణువర్ధన్

ఫిరంగిపురం: గ్రామాభివృద్ధికి సర్పంచ్‌లు చేసిన కృషి ఎనలేనిదని మండల ప్రత్యేకాధికారి విష్ణువర్ధన్ అన్నారు. మండలంలోని మేరికపూడి గ్రామంలో పదవీవిరమణ పొందిన సర్పంచులు పూసపాటి మల్లేశ్వరి, కంజుల పద్మావతికి సోమవారం పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి విష్ణువర్ధన్ హాజరై మాట్లాడారు. సర్పంచుల పదవీ విరమణతో ప్రత్యేకాధికారుల పాలన సాగుతోందని, ఎటువంటి సమాచారం కావాలన్నా ప్రజలు సచివాలయంలో సంప్రదించాలని కోరారు. అనంతరం సర్పంచులను సన్మానించారు. కార్యక్రమంలో పూసపాటి వెంకట్రామిరెడ్డి, కంజుల బ్రహ్మారెడ్డి, దేవరపల్లి బ్రహ్మారెడ్డి, తిప్పారెడ్డి, బైరాగిరెడ్డి, తల్లూరి రాజు, ద్రోణాదుల మస్తాన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమాకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలి

సిబ్బందికి సూచనలిస్తున్న ఏడీసీ చైర్‌పర్సన్, ఎండీ లక్ష్మీ పార్థసారథి

తాడికొండ: రాజధానిలో నిర్మాణ పనులు చేపడుతున్న గుత్తేదారు క్యాంపు సైట్లల్లో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ) చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీ పార్థసారథి అన్నారు. తుళ్లూరు ఆర్వీఆర్ క్యాంప్ సైట్ వద్ద ఆదివారం ట్రాలీ లారీలో జరిగిన అగ్నిప్రమాద స్థలాన్ని ఆమె సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఆర్వీఆర్ పనుల కోసం యంత్రాన్ని తీసుకువచ్చిన ట్రాలీ లారీని దిగుమతి అయిన వెంటనే ఎందుకు పంపలేదని గుత్తేదారులను ప్రశ్నించారు. గుత్తేదారు క్యాంప్ సైట్‌లలో కనీస భద్రతా చర్యలు చేపట్టకపోవటం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సమర్థులైన కాపలా సిబ్బందిని నియమించకపోవడం వల్లే అనుకోని సంఘటనలు జరుగుతున్నాయని, సీసీ కెమెరాల నిఘాలో క్యాంప్ సైట్లు ఉండాలని, వేసవిలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలను గుత్తేదారు సంస్థలు తీసుకునేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఏడీసీ చీఫ్ ఇంజినీర్లు బి.నరసింహమూర్తి, సీహెచ్ ధనుంజయలను ఆమె ఆదేశించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

తాడేపల్లి రూరల్: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను స్థానిక టీడీపీ నాయకులు సోమవారం లబ్ధిదారులకు వారి నివాసాలకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను తాడేపల్లి పట్టణ పరిధిలోని 18వ వార్డుకు చెందిన నాగిడి దీక్షతకు రూ.25 వేలు, 23వ వార్డుకు చెందిన శంకర్‌శెట్టి నాగమణికి రూ.50 వేల విలువైన చెక్కులను అందజేశామని తెలిపారు. చెక్కుల మంజూరుకు సహకరించిన మంత్రి నారా లోకేష్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముమ్మిడి సత్యనారాయణ, ఇట్టా భాస్కర్, సాంబశివరావు, లక్ష్మి, అశోక్, నారాయణ, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
కుంచనపల్లి బ్రాంచి
అరవింద స్కూల్ ప్రక్కన, కె.ఎల్.యు రోడ్డు, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, ఏపి-522501. ఫోన్: 8977513968.
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు
అనుబంధం-IV-ఎ (రూల్ 8(6) & 9(1) చూడవలెను)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) & 9 (1) లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన)
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తిరిగి వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏది ఉన్నదో", "అది ఎలా ఉన్నదో అలా", "అక్కడ ఏది ఉంటే అది" మరియు "సహాయం లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ అస్సెట్స్/లు/బకాయిలు/రిజర్వ్ ధర /ఈ-వేలం తేదీ & సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల మొత్తం వివరాలు ఈ దిగువ పేర్కొనబడినవి.
ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా
స్థిరాస్తుల వివరములు
బకాయి మొత్తం
రిజర్వు ధర, ధరావత్తు & బిడ్ పెంపుదల
స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం / భౌతికం
శ్రీమతి వెంకట లక్ష్మి మంజుషా సింగలూరి, ఆర్/ఓ: ఫ్లాట్ నెం. 406, 4వ అంతస్తు, అన్నపూర్ణ రెసిడెన్సీ, హర్ష ఎలైట్ ఎదురుగా, కుంచనపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522501.
షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, మంగళగిరి ఎస్.ఆర్.ఓ, తాడేపల్లి మండలం, కొలనుకొండ గ్రామ పంచాయతీ మరియు గ్రామం, ఆర్.ఎస్.నెం. 81/8లో మొత్తం 499.44 చదరపు గజాలు లేదా 417.58 చదరపు మీటర్ల భూమిలో 49.44 చదరపు గజాలు లేదా 41.34 చదరపు మీటర్ల విస్తీర్ణం గల అవిభక్త మరియు అనిర్దిష్ట వాటా. (మొత్తం 557.0 చదరపు గజాలలో, 57.56 చదరపు గజాలు రోడ్డు వెడల్పు కోసం వదిలివేయబడినది కాబట్టి 499.44 చదరపు గజాలు మాత్రమే మిగిలి ఉన్నాయి). హద్దులు: తూర్పు: కాట్రగడ్డ రామ కోటేశ్వర రావు గారి ఆస్తి, పడమర: కాట్రగడ్డ రామ కోటేశ్వర రావు గారి ఆస్తి, ఉత్తరం: మంచినీటి కాలువ, దక్షిణం: పి.డబ్ల్యూడి కరకట్ట. పై హద్దులలో 499.44 చదరపు గజాలు లేదా 417.58 చదరపు మీటర్ల ఇంటి స్థలంలో 49.44 చదరపు గజాలు లేదా 41.34 చదరపు మీటర్ల అవిభక్త మరియు అనిర్దిష్ట వాటా అన్ని సులభ హక్కులతో సహా.
షెడ్యూల్-బి: మొత్తం షెడ్యూల్-ఎ ఆస్తిలో సబితా నిలయం పేరు మరియు శైలిలో నిర్మించిన అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని డోర్ నెం.21-4-46/బి5 మరియు అసెస్‌మెంట్ నెం.1143025685, అమోదించబడిన ప్లాన్ ప్రకారం 4వ అంతస్తులో ఫ్లాట్ నెం.502 మరియు క్రమబద్ధీకరణ ప్లాన్ ప్రకారం 4వ అంతస్తులో ఫ్లాట్ నెం.బి5 కి హద్దులు: తూర్పు: ఖాళీ స్థలం - సెట్ బ్యాక్, పడమర: ఖాళ